# S.S.C. PUBLIC EXAMINATIONS, MARCH-2019

## PRINCIPLES OF VALUATION

COMPOSITE COURSE: TELUGU PAPER -I

## ప్రథమ భాష : తెలుగు (కాంపోజిట్ కోర్సు)

PARTS 'A' & 'B'

**సాధారణ సూచనలు:**

1. అసిస్టెంట్ ఎగ్జామినర్స్, తప్పులను అండర్‌లైన్ చేసి చూపవలెను.
2. కరెక్ట్ ఆన్సర్‌ను (✔) తోను, కానిచో (✗) తోను చూపవలెను.
3. విద్యార్థి స్థాయిని బట్టి సమాధానమునకు మార్కులు వేయవలెను.
4. సమాధానం విషయానుగుణంగా ఉంటే కనిష్టంగా సగం కంటే ఎక్కువ మార్కులనివ్వాలి.
5. 1/4, 3/4 వంటి మార్కుల నీయరాదు.
6. విద్యార్థి రాసిన అంశాలలో ప్రతిపదార్థము, లఘురూప, వ్యాసరూప సమాధానాలలో అక్షర దోషాలకు 1/8 మార్కు చొప్పున గరిష్టంగా ఒక్కొక్క విభాగానికి 1 మార్కు చొప్పున తగ్గించాలి.
7. ఒకే విధమైన తప్పులను ఒక తప్పుగానే లెక్కలోకి తీసుకొనవలెను.
8. కరెక్ట్ కాని ఆన్సర్స్‌ను కొట్టివేసి మార్జిన్‌లో '0' (సున్న) లేదా (Zero) అని వ్రాయవలెను.
9. అధికముగా (Extra) వ్రాసిన సమాధానములను కూడా పరిశీలించి, మార్కులను వేసి, ఎక్కువగా మార్కులను పొందిన వానిని కౌంటింగ్ లోనికి తీసుకొని, మిగిలిన వాటికి "అధికము" (Extra) అని వ్రాయవలెను.
10. అసంగతము, అప్రస్తుతము, అధికము (Extra) అయిన సమాధానము దగ్గర ఆయా పదములను వ్రాయవలెను.
11. పేజివారీ, మార్కులను కుండలీకరణ (round) చేయవలెను మార్కులు లేనిచో "NIL" అని వ్రాయవలెను.
12. పేజీవారీ, ప్రశ్నవారీ మార్కుల సమానతను పరిశీలించిన తరువాతనే, రౌండ్ ఫిగర్ చేసి అక్షరములలో (In words) వ్రాయవలెను.
13. ఉత్తీర్ణత (Pass)కు దగ్గరగా నున్న విద్యార్థి సమాధాన పత్రమును మరొకమారు పరిశీలించి విద్యార్థికి న్యాయము (Justice) జరుగునట్లు చూడవలెను.

.....

## పార్టు - ఎ (40 మా)

**I. అవగాహన - ప్రతిస్పందన:** **15 మా॥**

**ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థము వ్రాసిన,** **5 మా॥**

| | | |
|---|---|---|
| 1. అనుగుణమైన అన్వయ క్రమాన్ని పాటించిన | 1 మా॥ | } |
| 2. పరస్పర సంబంధమును కలుపుతూ వ్రాసిన | 1 మా॥ | } |
| 3. పదములకు సరైన అర్థములు వ్రాసిన | 3 మా॥ | } |

**1.** **దెసలను కొమ్మ లొయ్యనతి దీర్ఘములైన కరంబులన్ బ్రియం**
**బెసగఁగ నూదినిక్కి రజనీశ్వరుఁ డున్నతలీలఁ బేర్చునా**
**కసమను పేరిభూరుహము కాంతనిరంతర తారకాలస**
**త్కుసుమ చయంబు గోయుట కోకోయనఁ బ్రాకె సముత్సుకాకృతిన్**

ప్రతిపదార్థం

| | | |
|---|---|---|
| దెసలు + అను | = | దిక్కులు అనే |
| కొమ్మలు | = | కొమ్మలను |
| ఒయ్యన్ | = | మెల్లగా |
| అతిదీర్ఘములు + ఐన | = | మిక్కిలి పొడవైన |
| కరంబులన్ | = | కిరణాలు అనే చేతులతో |
| ప్రియంబు | = | మిక్కిలి ప్రేమ |
| ఎసగగన్ | = | వృద్ధిపొందునట్లుగా |
| ఊది | = | పట్టుకొని |

| | | |
|---|---|---|
| నిక్కి | = | పైకి లేచి |
| రజని + ఈశ్వరుడు | = | రాత్రికి ప్రభువైన చంద్రుడు |
| ఉన్నత లీలన్ | = | ఎత్తైన విధంగా |
| పేర్చు | = | విస్తరించిన |
| ఆకసము | = | ఆకాశము |
| అను పేరి | = | అను పేరు గల |
| భూరుహము | = | చెట్టు యొక్క |
| కాంత | = | కాంతివంతములైన |
| నిరంతర | = | ఎల్లప్పుడు |
| తారకా | = | నక్షత్రములతో |
| లసత్ | = | ప్రకాశించుచున్న |
| కుసుమ | = | పుష్పముల |
| చయంబున్ | = | సమూహాన్ని |
| కోయుటకున్ | = | కోయడం |
| ఒకో | = | కోసమో |
| అనన్ | = | అన్నట్లుగా |
| సముత్సుక | = | మిక్కిలి ఆసక్తి చూపునట్టి |
| ఆకృతిన్ | = | ఆకారంతో |
| ప్రాకెన్ | = | వ్యాపించాడు |

**(లేదా)**

**చిక్కని పాలపై మిసిమి జెందిన మీఁగడ పంచదారతో**

**మెక్కిన భంగి నీవిమల మేచకరూప సుధారసంబు నా**

**మక్కువ పళ్ళెరంబున సమాహిత దాస్యమ నేటి దోయిటన్**

**దక్కెనటంచు జుఱ్ఱెదను దాశరథీ కరుణాపయోనిధీ.**

**ప్రతిపదార్థం:**

| | | |
|---|---|---|
| కరుణాపయోనిధీ | = | దయకు సముద్రుని వంటివాడా ! |
| దాశరథీ | = | దశరథుని కుమారుడవైన రామా ! |
| చిక్కని | = | చిక్కనైన |
| పాలపై | = | పాలమీద |
| మిసిమి + చెందిన | = | మిసమిసలాడుతున్న |
| మీదు + కడన్ | = | మీఁగడను |
| పంచదారతోన్ | = | పంచాదారతో కలిపి |
| మెక్కిన | = | తిన్న |
| భంగిన్ | = | విధంగా |
| నీ | = | నీ యొక్క |
| విమల | = | స్వచ్ఛమైన |
| మేచక | = | నల్లని |
| రూప | = | ఆకారమనెడి |

| | | |
|---|---|---|
| సుధా | = | అమృతమువంటి |
| రసంబు | = | రసాన్ని |
| నా | = | నా యొక్క |
| మక్కువ | = | ప్రేమ అనే |
| పళ్ళెరంబునన్ | = | భోజనపాత్రలో |
| సమాహిత | = | శ్రద్ధతో కూడిన |
| దాస్యము | = | సేవ అనే |
| దోయిటన్ | = | దోసిలి అందు |
| దక్కెన్ | = | లభించింది |
| అటంచు | = | అనుకుంటూ |
| జుఱ్ఱెదను | = | జుర్రుతాను. |

**2. అపరిచిత పద్యంపై ప్రశ్నలకు జవాబులు వ్రాసిన** **5 × 1 = 5 మా**

అ. కమలములు నీటిని విడిచిపెట్టి బయటకు వస్తే సూర్యకాంతి సోకి వాడిపోతాయి.

ఆ. తమ తమ స్థానములు తప్పినప్పుడు మిత్రులు శత్రువులు అవుతారు.

ఇ. "తమ తమ స్థానములు తప్పినప్పుడు" అనే అర్థాన్ని ఇచ్చే పద్యపాదము

"తమ తమ నెలవులు తప్పిన"

ఈ. తామరలకు మిత్రుడు సూర్యుడు.

ఉ. ఈ పద్యములోని మకుటం సుమతీ !

**3. అపరిచిత గద్యంపై ప్రశ్నలకు జవాబులు** **$5 \times {}^{1}/_{2} = 2^{1}/_{2}$ మా**

అ. చదువుకున్న వాళ్ళకు నోటిమాటల భాషతోపాటు కావ్యభాష కూడా అవసరమైంది.

ఆ. కావ్యాలను నోటితో వాడుకభాషలోనే చెప్పేవారు.

ఇ. వ్యాఖ్యానాలు చేసేటప్పుడు కావ్యభాష ఉండేది.

ఈ. వచన రచనకు వాడిన భాష వాడుక భాష.

ఉ. చదువుకోని వాళ్ళ భాష నోటిమాటల భాష.

**4. లేఖపై ప్రశ్నలకు జవాబులు** **$5 \times {}^{1}/_{2} = 2^{1}/_{2}$ మా**

అ. ఆవంచ ప్రసాద్ శ్రీశైలంలో నివసిస్తున్నాడు.

ఆ. పాఠశాల నివేదికను ప్రధానోపాధ్యాయులు అందించారు.

ఇ. అనంతకుమార్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో చదువుచున్నాడు.

ఈ. ముఖ్య అతిథిగారు దేశ ప్రగతి విద్యార్థుల చేతుల్లోనే ఉందని సందేశమిచ్చారు.

ఉ. ఈ లేఖలో పాఠశాల వార్షికోత్సవము గురించి ప్రస్తావించబడింది.

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత** **25 మా.**

**అ. లఘు సమాధానాల ప్రశ్నలు** **5 × 2 = 10 మా.**

**సూచన: 5 నుండి 9 వరకు గల ప్రశ్నలకు క్రింద ఇచ్చిన పాయింట్ వంటివి ఏవి వ్రాసిననూ పాయింట్‌కు 1/2 మార్కు చొప్పున ఇవ్వవలెను.**

**5. 'మాణిక్యవీణ పాఠ్యభాగ రచయిత గురించి రాయండి.** **2 మా.**

జ. 1. మాణిక్యవీణ పాఠ్యభాగ రచయిత మిసరగండ విశ్వరూపాచారి అనే పేరు గల విద్వాన్ విశ్వం.

2. 20వ శతాబ్ది

3. వీరు సంస్కృతాంధ్ర భాషలలో పండితుడు.

4. సాహితీవేత్తగా, రాజకీయ నాయకునిగా, పత్రికా సంపాదకునిగా బహుముఖ ప్రతిభాశీలి.

5. సంస్కృతం నుండి గ్రంథాలను తెలుగులోకి అనువదించారు.

6. అవి–ఇవి, తెలుపు–నలుపు, మాణిక్యవీణ వంటి శీర్షికలతో పాటు, ప్రేమించాను నవల, ఒకనాడు, పెన్నేటి పాట కావ్యాలు వీరి కలం నుండి జాలువారినవి.

7. వీరు తన సాహిత్యసేవకు కళాప్రపూర్ణ బిరుదు, డి.లిట్ పట్టా అందుకున్నారు.

**6. 'పీఠిక' ప్రక్రియను వివరించండి. 2 మా.**

జ. 1. ఆధునిక తెలుగు సాహిత్య ప్రక్రియలలో ప్రసిద్ధ ప్రక్రియ పీఠిక.

2. గ్రంథమును కాని, గ్రంథ నేపథ్యాన్ని గురించి కాని కవి లేక వేరొకరు వ్రాసే పరిచయ వాక్యాలే పీఠిక.

3. ఇది ముందుమాట, ప్రస్తావన, తొలిపలుకు, మున్నుడి. ఆముఖం మొదలైన పేర్లు కలిగియున్నది.

4. ఇది విమర్శ ప్రధానం.

5. ఇందులో తులనాత్మక పరిశీలన కనిపిస్తుంది.

**7. "కష్టం ఒకళ్ళది ఫలితం మరొకళ్ళది" అని అనడంలో రచయిత ఉద్దేశం ఏమై ఉంటుంది. 2 మా.**

జ. 1. ఆధునిక సమాజంలో ఒకరు కష్టపడుతుంటే ఆ ఫలితాన్ని వేరొకరు అనుభవిస్తున్నారు.

2. గ్రామాలలో కులవృత్తులవారు వస్తువులను ఉత్పత్తి చేస్తున్నారు.

3. దళారులు ఉత్పత్తిదారులకు తగిన ధర ఇవ్వడం లేదు.

4. గిట్టుబాటు ధరకూడ రైతులకు / ఉత్పత్తిదారులకు దొరకడం లేదు.

5. కొంతమంది ఉత్పత్తిదారుల కష్టాలను మరింతగా దోచుకుంటున్నారు.

6. అందుకనే కవి కష్టం ఒకరిది ఫలితం మరొకరిది అని అంటున్నారు.

7. ఉత్పత్తిదారులకు తగిన ఫలితాన్ని అందించడం మన అందరి కర్తవ్యమని కవి భావన.

**8. ప్రతి వాళ్ళు ప్రశ్నించారు చరిత్ర సాగిన క్రమాన్ని అని స్త్రీల గురించి రచయిత్రులు ఎందుకు పేర్కొన్నారు.**

**2 మా.**

జ. 1. సంప్రదాయ చరిత్రకారులు స్త్రీలను చరిత్రలో అక్కడక్కడ పౌడరు అద్దినట్లు అద్దుతుంటారు.

2. ఈ దురాగతాన్ని స్త్రీల ఉద్యమం ప్రశ్నిస్తూనే ఉన్నది.

3. ఒక సమూహంగా స్త్రీలు చేసిన పోరాటాలకు, ఎదుర్కొన్న సంఘర్షణలకు, సాధించిన విజయాలకు గుర్తింపు దొరకడం లేదు.

4. స్వాతంత్ర్యోద్యమంలో ఆశ్చర్యపరచిన స్త్రీల పాత్రకు చరిత్రలో గుర్తింపు దొరకడం లేదు.

5. చరిత్ర స్త్రీ ప్రాతినిథ్యాన్ని ప్రతిబింబించేది కాదని విమర్శ.

6. స్త్రీల ఉద్యమాన్ని సమాజం పట్టించుకోవడం లేదు.

7. అందువల్లనే రచయిత్రులు పై విధంగా ప్రశ్నించారు.

**9. యుద్ధభూమిలో రావణుని పక్షం వదిలి శ్రీరాముని శరణాగతి పొందిన రావణుని సోదరుని పాత్ర స్వభావం రాయండి.** **2 మా.**

జ. 1. యుద్ధభూమిలో రావణుని పక్షం వదిలి శ్రీరాముని శరణు కోరినవాడు విభీషణుడు.

2. ఇతడు రాక్షసవంశంలో జన్మించిన గొప్ప ధర్మాత్ముడు.

3. రావణునితో అతని తప్పులను తెలియజేసిన ధైర్యశాలి.

4. రావణునికి నీతిబోధ చేసి అతని ఆగ్రహానికి గురై తప్పనిసరై శ్రీరాముని శరణుపొందాడు.

5. రావణ మరణానంతరం లంకానగరానికి రాజు అయ్యాడు.

6. దుర్జనులను ఆశ్రయించటం వలన కలిగే ఇబ్బందులకు, సజ్జనులను ఆశ్రయించటం వలన కలిగే ప్రయోజనాలకు దర్పణం, విభీషణుని పాత్ర.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు** **$3 \times 5 = 15$ మా.**

**సూచన:** (10,11, 12 ప్రశ్నలలో క్రింద ఇచ్చిన పాయింట్స్ వంటివేవైనను పదింటికి ఒక్కొక్క పాయింట్‌కు $^1/_2$ మార్కు చొప్పున ఇవ్వవలెను).

**10. 'శతక మధురిమ' పాఠ్యభాగ మాధారముగా సజ్జనుని లక్షణాలను వివరించండి.** **5 మా**

జ. **సజ్జనుల లక్షణాలు :**

1. మానవుడు నీరులాగ కాలిన ఇనుము వంటి అధములను చేరకూడదు. తామరాకు వంటి మధ్యములను చేరకుండా ముత్యపుచిప్ప వంటి ఉత్తములను చేరాలి.
2. మూర్ఖుల మనసు రంజింపచేయ యత్నించి వారితో సమానులు కాకూడదు.
3. దీనులకు, అనాథలకు ప్రేమతో దానం చెయ్యాలి.
4. తన దేశము, మతము, భాష, ఆచారములపై ప్రేమను చూపాలి.
5. మంచి పనులు చేసేందుకు తపన ఉండాలి.
6. సద్గుణుడు తనకు ఇతరులు కీడుచేసిననూ కోపగించక పెరుగువలె ఉపకారము చేస్తాడు.
7. అమృత సముద్రము వంటి ధర్మావలంబి అయిన మానవుడు కాకి వంటి నీచుడు చేసిన నిందలను తన లోపంగా గుర్తించడు.
8. దేవునికి నిరంతరం దాసుడై ఉండాలి.
9. ఇతరుల ధనాన్ని ఆశించకూడదు. నిరర్థకములైన చెడుపనులు చేయకూడదు.
10. వరదలో మునిగిన పొలం దున్నుట, కరువులో చుట్టాల ఇండ్లకు వెళ్లుట, తన గుట్టు పరుల ముందు రట్టు చేయుట, పిరికివానికి నాయకత్వం అప్పగించుట మొదలైన కూడని పనులు చేయనివాడు.

(లేదా)

**"భిక్ష' పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటలలో రాయండి.**

జ. 1. వ్యాసుడు తన శిష్యులతో కాశీనగరంలో భిక్ష కోరినాడు.

2. ఆ నగర స్త్రీలు రకరకాల కారణాలతో ఆ రోజు భిక్ష పెట్టలేదు.

3. పూర్వం ఆ నగర స్త్రీలు సన్యాసులను శివునిగ భావించి పూజించి భిక్షపెట్టేవారు.

4. అట్టివారు ఆ రోజున ఎవరూ భిక్ష పెట్టకపోవటం ఆశ్చర్యమని వ్యాసుడు అనుకొన్నారు.

5. రేపటి మీది ఆశతో ఆ రోజు ఉపవాసము ఉందామనుకొనెను వ్యాసుడు.

6. మర్నాడు కూడ శివుని మాయవల్ల భిక్ష దొరకనందున భిక్షా పాత్రను సన్యాసి స్వభావమునకు విరుద్ధముగ నట్టనడివీధిలో విసిరికొట్టాడు.

7. "ఈ నగర జనులకు మూడు తరాలదాకా ధనం, విద్య, మోక్షం లేకుండుగాక" అని శపించబోయాడు.

8. శపించబోయిన వ్యాసుని పార్వతి సంయమివరా ! అని వ్యంగ్యంగా పిలిచి ఒక్కరోజుకు ఆకలికి తట్టుకోలేవు. నీవేమి శాంతుడవు?

9. అన్నం దొరకకపోతే కోపగిస్తావా ? ఇది నీకు తగునా ? నీకు నిజంగా ఓర్పు ఉందా ? మునులు మొదలైనవారు నీకంటే తెలివికలవారు కారా ?

10. మనం ఉన్న ఊరు కన్నతల్లితో సమానం అనే విషయం నీకు తెలియదా ? ఈ నగరంపై శపించ తగునా అని మృదువుగ మందలించింది.

11. ఆకలితో ఉన్నవాడిని బాధపెట్టడం మంచిది కాదు. మా యింట్లో అన్నం తిన్న తర్వాత నీతో మాట్లాడుతాను.

12. అని పలికిన వ్యాసుడు సూర్యుడు అస్తమిస్తున్నాడు. తానొక్కడినే భోజనానికి రానని చెప్పాడు.

13. ఆమె నవ్వి శివుని దయతో ఎంతమందికైన మీరు కోరినట్లు భోజనం పెడతానని, నీ శిష్యులతో రమ్మని అని పలికింది.

14. వ్యాసుడు సరేనని తన శిష్యులతో గంగానదికి స్నానానికి వెళ్ళి వచ్చాడు.

15. ఆ ఇల్లాలు వారందరికి రుచికరమైన భోజనం పెట్టింది.

**11. శ్రీమద్రామాయణంలో చిత్రింపబడిన మానవీయ సంబంధాలను వివరించండి. 5 మా**

జ. 1. తల్లిదండ్రుల పట్ల పుత్రులు వ్యవహరించాల్సిన విధానం, అన్నదమ్ముల మధ్య గల అనురాగం రామలక్ష్మణ భరత శత్రుఘ్నుల పాత్రలు తెలియజేస్తాయి.

2. సీతారాముల పాత్ర ద్వారా ఆదర్శ దంపతుల అనుబంధం సమాజానికి తెలియజేయబడింది.

3. గురుశిష్యుల మధ్య ఉండే ప్రగాఢమైన అనుబంధం విశ్వామిత్రుడు, రామలక్ష్మణుల పాత్రల ద్వారా తెలుస్తుంది.

4. ప్రభుభక్తి, సేవాతత్పరత, కార్యనిర్వహణా సామర్థ్యం మొదలైన అంశాలు హనుమంతుని వ్యక్తిత్వం ద్వారా గ్రహింపవచ్చు.

5. చెప్పుడు మాటలను వినడం ద్వారా కుటుంబానికి కలిగే అనర్థాలు కైక, మంథర పాత్రల ద్వారా అవగతం అవుతాయి.

6. ధర్మతత్పరత, ఆశ్రిత జనసంరక్షణ, దుష్టజన శిక్షణ మొదలైన అంశాలు శ్రీరాముని వ్యవహారశైలి ద్వారా గ్రహింపవచ్చు.

7. దుర్జనులను వీడి సజ్జనులను ఆశ్రయించడం వల్ల సత్ఫలితాలు కలుగుతాయనే విషయం సుగ్రీవ, విభీషణుల పాత్రల ద్వారా తెలుస్తుంది.

8. ఉత్తమ మైత్రీ బంధం రామ సుగ్రీవుల మైత్రి ద్వారా సమాజానికి తెలుస్తుంది.

9. పరస్త్రీల పట్ల కామవాంఛతో ప్రవర్తించేవానికి దుర్గతులు కలగడంతోపాటు, సర్వనాశనం కలుగక తప్పదనే విషయం రావణుని పాత్ర ద్వారా తెలుస్తుంది.

10. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు, నైతిక విలువలు భావితరాలకు ఆదర్శమని రామాయణం ప్రబోధిస్తుంది.

**(లేదా)**

**భరతుడు చేసిన పాదుకా పట్టాభిషేక వృత్తాంతాన్ని విశ్లేషించండి. 5 మా.**

జ. 1. భరతదుడు అయోధ్యావాసులతో కలిసి శృంగిబేరపురం చేరాడు.

2. గుహుడు భరతుని అంతరంగం కనిపెట్టి స్వాగతం పలికాడు.

3. గుహుని సహకారంతో భరద్వాజుని ఆశ్రమం చేరాడు.

4. భరద్వాజుని సత్కారాలు పొంది చిత్రకూటం వైపు వెళ్ళాడు భరతుడు.

5. భరతుని ఆడంబరాన్ని చూసి లక్ష్మణుడు తొందరపడి రామునితో భరతుడు యుద్ధానికి వస్తున్నాడు. మనం ధనుర్బాణాలను సిద్ధం చేయాలని అన్నాడు.

6. రాముడు లక్ష్మణుని మందలించాడు.

7. భరత శత్రుఘ్నులు శ్రీరాముని చూసి దుఃఖించారు.

8. రాముడు దుఃఖించి కుశలప్రశ్నలనంతరం రాజనీతి ధర్మాలను బోధించాడు.

9. రాముడు దశరథుని మరణవార్త విని విలపించాడు.

10. భరతుడు రాముని రాజువు కమ్మని కోరగా తిరస్కరించాడు.

11. భరతుని కోరికమేరకు పాదుకలను ఇచ్చాడు.

12. భరతుడు నంది గ్రామం చేరి పాదుకలను సింహాసనంపై ఉంచి పాదుకలకు పట్టాభిషేకం చేసాడు.

**12. మొక్కల పెంపకం ఆవశ్యకతను తెలియజేసే విధంగా కొన్ని నినాదాలు రాయండి. 5 మా**

1. పచ్చని చెట్లు – ప్రగతికి మెట్లు

2. చెట్లను రక్షించండి – అవి మిమ్ములను రక్షిస్తాయి.

3. మొక్కలు ఉంటే ప్రగతి – మొక్కలు లేకుంటే వెలితి.

4. చెట్లను నాటుదాం – పచ్చదనాన్ని పెంచుదాం.

5. పచ్చని చెట్లను నాటుదాం – ప్రకృతిని కాపాడుదాం.

6. పచ్చదనాన్ని పెంచు – ఆరోగ్యాన్ని పంచు.

7. చెట్లను నరకద్దు – ప్రగతికి ముప్పు తేవద్దు.

8. పచ్చని మొక్కను నాటుదాం – చక్కని గాలిని పీల్చుదాం.

9. చెట్లను పెంచు – వానలు వచ్చు.

10. చెట్లు ఉంటే కలిమి – చెట్లు లేకుంటే లేమి.

**(లేదా)**

**పల్లెల గొప్పదనాన్ని, అక్కడ ప్రజల అనుబంధాలను ప్రశంసిస్తూ మిత్రునికి లేఖ.** **5 మా**

**గమనిక: లేఖారూపమును అనుసరించుట అందలి ముఖ్యాంశములు**

| | | |
|---|---|---|
| 1. స్థలం, తేది | 1/2 మా | **5 మా** |
| 2. సంబోధన | 1/2 మా | |
| 3. విషయం | 3 మా | |
| 4. దిగువ సంబంధవాచకం | 1/2 మా | |
| 5. చిరునామా | 1/2 మా | |

# TELUGU - PAPER - I

## FIRST LANGUAGE - COMPOSITE COURSE

**PART - B**

**Max Marks - 20**

**III.** భాషాంశాలు

సూచన: విద్యార్థులు సమాధానములను నిర్దేశించిన బ్రాకెట్లలోనే రాయాలి **18 × 1 =18 మా**

బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. **B** – అవగాహన
2. **C** – అతిథి
3. **A** – బంగారం, హేమం
4. **B** – ఉపాధ్యాయుడు, తండ్రి
5. **D** – విన్నాణం
6. **D** – త్రికసంధి
7. **B** – ప్రముఖదినం
8. **A** – ద్విగు సమాసము
9. **C** – 'స'గణము
10. **B** – ఉత్పలమాల

11. **D** – అతిశయోక్తి అలంకారం

12. **C** – లాటానుప్రాసాలంకారము

13. **D** – వృద్ధుడు బాలుడిని పరీక్షించి ప్రేమగా చేరదీశాడు.

14. **B** – శత్రర్థక వాక్యము

15. **A** – ప్రశ్నార్థక వాక్యము

16. **C** – ఆశ్చర్యార్థక వాక్యము

17. **C** – అగస్త్యభ్రాత

18. **D** – మరణించడం

**సొంత వాక్యాలు** **2 × 1 = 2 మా**

**19. అగ్రతాంబూలం :** అర్థవంతమైన వాక్యంలో ప్రయోగించినందుకు **1 మా**

**20. స్మితకాంతి :** అర్థవంతమైన వాక్యంలో ప్రయోగించినందుకు **1 మా**